జ్యోతికి సన్మానం

ఎర్రగడ్డ, ఆగస్టు 24: పౌరసరఫరాల శాఖ 7వ సర్కిల్ ఏసీఎస్ఓగా జ్యోతి ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. శనివారం 7వ సర్కిల్ రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. జ్యోతిని కలిసిన వాళ్లలో సంఘం అధ్యక్షుడు బొడ్డు ప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, పిట్ల మనోహర్, సలహాదార్లు పత్తి దేవేందర్, కిషన్‌గోపాల్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు ఎర్రం శ్రావణ్, మహిమారాణి, రహ్మత్‌ఖానమ్, సరిత తదితరులున్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఎర్రగడ్డ, ఆగస్టు 24: బోరబండ డివిజన్ స్వరాజ్‌నగర్‌లోని రాక్స్‌టౌన్ హైస్కూల్లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

యువకుడి ఆత్మహత్య

బండ్లగూడ,ఆగస్ట్ 24: మానసిక స్థితి బాగలేక యువకుడు ఆత్మహత్యకు చేసుకున్న సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఇన్‌స్పెక్టర్ వెంకటరామిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. నౌనెంబర్‌కు చెందిన మహ్మద్‌గౌస్ (22) స్థానికంగా ఉన్న మార్బుల్ దుకాణంలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంత కాలంగా అతడి మానసిక పరిస్థితి బాగ లేక పోవడంతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు.అనంతరం మృత దేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్త ఉస్మానియా ఆస్పత్రికితరలించి కేసు నమోదు చేసుకున్నారు.

ఘనంగా గరుడ సేవా మహోత్సవం

ఖైరతాబాద్, ఆగస్టు 24 : ఖైరతాబాద్ లోని స్వయంబు బండ నారసింహ స్వామి గురుడ సేవా మహోత్సవం శనివారం రాత్రి నేత్రపర్వంగా సాగింది. ఈ సందర్భంగా స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో నిర్వహించిన ఊరేగింపు ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

శుద్ధిచేసిన తాగునీటిని అందించండి

- నీటి సరఫరాలో అసౌకర్యం కలుగకుండా చూడాలి
- జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్

ఆనంద్ బంజారాకాలనీలో అధికారులతో కలిసి నీటి సరఫరాను అడిగి తెలుసుకుంటున్న జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్

జూబ్లీహిల్స్,ఆగస్టు24: నగర ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించడంతో పాటు నీటి సరఫరాలో అసౌకర్యం కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేస్తూ ఇటీవల వాటర్ బోర్డ్ ఈడీ గా బాధ్యతలు చేపట్టిన ఆయన శనివారం బంజారాహిల్స్ సబ్ డివిజన్‌లోని బంజారాహిల్స్, తట్టిఖాన సెక్షన్‌ల పరిధిలో అధికారులతో కలిసి పర్యటించారు. నగరానికి సరఫరా అవుతున్న నీటి వనరులు, తాగునీటి సరఫరా తీరుతెన్నులు, నీటిని శుద్ధి చేసే రిజర్వాయర్లు, నీటి నాణ్యతను పెంచే క్లోరిన్ ఆపరేషన్స్ తదితర అంశాలను పరిశీలించారు. దీంతోపాటు లైన్‌మెన్‌లు, ఇతర వాటర్, సీవరేజీ బోర్డు సిబ్బంది, నెట్‌వర్క్ అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనంద్ బంజారాకాలనీలో పర్యటించి స్థానికులతో మాట్లాడటంతో పాటు నీటి నాణ్యత యాప్, మీటర్‌ల వ్యవస్థల పనితీరును పరిశీలించారు. శ్రీరాంనగర్ బస్తీలో పర్యటించి సీవరేజీ ఫిర్యాదులు, మ్యాన్ హోల్స్ సంఖ్య, పైప్‌లైన్‌లు విస్తృతి, సీవరేజీ ఆపరేషన్స్‌పై క్షేత్రస్థాయిలో వివరాలు తెలుసుకున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి సరఫరా, ఇబ్బందులు లేని సీవరేజీ వ్యవస్థల సేవలలో రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్-1 విజయరావు, సీజీఎం ప్రభు, డివిజన్-6 జీఎం హరిశంకర్, డీజీఎం ఇంద్రశీలతో పాటు ఆయా సెక్షన్‌ల మేనేజర్లు, వాటర్ సీవరేజీ బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరాంనగర్ బస్తీలో సీవరేజీ ఆపరేషన్స్‌పై వివరాలు తెలుసుకుంటున్న మయాంక్ మిట్టల్

కురుమ భవనానికి నిధులు మంజూరు చేయాలి

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కురుమలు

బండ్లగూడ,ఆగస్ట్ 24: కురుమ సంఘం భవనానికి స్థలం కేటాయిండంతో పాటు భవన నిర్మాణానికి తగిన నిధులను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కురుమ సంఘం సభ్యుడు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఏర్పడిన కార్పొరేషన్ నూతన కురుమ సంఘం సభ్యులు ఆయనను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండిపేట మండల పరిధిలో అనేక మంది కురుమలు ఉన్నారని తెలిపారు. వారి సంక్షేమం,అభివృద్ధి కోసం గండిపేట మండలంలో కురుమ సంఘం భవనం ఏర్పాటు కోసం కృషి చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అధికారులతో చర్చించి స్థలం ఏర్పాటుతో పాటు భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు అధ్యక్షుడు రమేశ్, నరేశ్‌కుమార్, మల్లేశ్, విజయ్‌కుమార్, వెంకట్, రమేశ్, లక్ష్మణ్, సత్యనారాయణ, విఠలయ్య, జగదీశ్వర్, బాలకృష్ణ, బాబు రావు, కార్పొరేటర్ సాగర్‌గౌడ్, నాయకులు సురేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన విపక్షాల బలం

ఖైరతాబాద్, ఆగస్టు 24 : లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్రంలో విపక్షాల బలం పెరిగిందని లోక్‌తాంత్రిక్ జనతాదళ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు జావిద్ రాజా అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గడిచిన పదేండ్లలో చట్టాలను రూపొందించుకుంటూ పోయిందని, అప్పుడు విపక్షాలు బలహీనంగా ఉన్నాయని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని, ఏదైనా చట్టం చేసే ముందుకు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో తమ పార్టీ పోటీ చేస్తుందని, అలాగే 2029 ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని తెలిపారు. అనంతరం పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా సంజయ్ ఆనంద్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. రత్నం, ఎమ్మి, శ్యామ్ పాల్, పల్లవి పాల్గొన్నారు.

రూ. 9 కోట్లతో అభివృద్ధి పనులు

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ,ఆగస్ట్ 24: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పీఅండ్‌టీ కాలనీ, రాధానగర్,నర్సారెడ్డి కాలనీ,పద్మశ్రీహిల్స్,కిస్మత్‌పూర్, అభ్యుదయ నగర్ తదితర కాలనీలలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు,కమ్యూనిటీ హాల్‌లకు రూ. 9 కోట్లతో చేపట్టనున్న నిర్మాణాలకు మేయర్ మద్దెల లత, కార్పొరేటర్లతో కలిసి శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ దినదినా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కమిషనర్ శరత్‌చంద్ర,కార్పొరేటర్లు పద్మావతి పాపయ్య యాదవ్,సాగర్‌గౌడ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

శంషాబాద్ రూరల్, ఆగస్టు 24 : సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. శనివారం శంషాబాద్ మండలంలోని చౌదర్‌గూడ గ్రామానికి చెందిన మునుగాల మాధవికి రూ. 45వేలు, ఘంటసాల గోపికి రూ. 28,500, బక్క అర్జున్ కు రూ.13,500 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు మేలు జరుగుతుందన్నారు. అనారోగ్యానికి గురై దవాఖానలో చికిత్స పొందుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారికి నాణ్యమైన వైద్యమందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

వాటర్, సీవరేజీ సమస్యలపై దృష్టి పెట్టాలి

జలమండలి అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి

జూబ్లీహిల్స్,ఆగస్టు24: ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వాటర్, సీవరేజీ సమస్యలపై దృష్టి పెట్టాలని వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి అధికారులను కోరారు. శనివారం డివిజన్-6 కార్యాలయంలో జీఎం హరిశంకర్ అధ్యక్షతన జలమండలి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 92 వ డివిజన్‌లో నెలకొన్న తాగునీటి సమస్యలు, సీవరేజీ ఓవర్ ఫ్లో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారాహిల్స్ సబ్ డివిజన్ డీజీఎం ఇంద్రశీల, మేనేజర్లు రాంబాబు (తట్టిఖాన), శివ (బంజారాహిల్స్), శ్యామ్ (ఎల్లారెడ్డిగూడ) తో పాటు వెంకటేశ్వర కాలనీ డివిజన్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన

మహిళలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వ్యవసాయ యూనివర్సిటీ, ఆగస్టు 24: సైబర్ నేరాలపై అవగాహన అవసరమని, ఏసీపీ ప్రకాశ్ రావు అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. యాంటీ ర్యాగింగ్ వారోత్సవాల సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. వీడియోలు, పోస్టర్లు, మొబైల్ యాప్ వినియోగం తదితర రంగాలలో సైబర్ నేరాలను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై అవగాహన కల్పించారు.స్వీయ రక్షణ విన్యాసాలను నేర్పించారు. సురేశ్, బాల్‌రాజు తదితరులు పాల్గొని విద్యార్థులకు సూచనలు చేశారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న చంద్రకుమార్

ఖైరతాబాద్, ఆగస్టు 24 : సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేండ్లు గడిచినా నేటికి ఉద్యమకారులపై కేసులు ఉండడం విచారకరమన్నారు. ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఒక్కొక్కరికి 240 గజాల స్థలం ఇస్తామని చెప్పారని, కాని ఎనిమిది నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఉద్యమకారులకు, వారి కుటుంబాలకు ప్రత్యేక గుర్తింపును ఇచ్చి పింఛన్లు కల్పించాలన్నారు.

ఉచిత కంటి, దంత వైద్య శిబిరం

జూబ్లీహిల్స్,ఆగస్టు24: నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆయా సేవలలో సామాజిక బాధ్యతను గుర్తించడం అభినందనీయమని రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడు బాలకోటి రెడ్డి అన్నారు. శనివారం కాకతీయ హిల్స్‌లోని నచికేత విద్యా మందిర్‌లో 'పుష్పగిరి వెటిరో రెటీనా ఇనిస్టిట్యూట్, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్' సౌజన్యంతో విద్యార్థులకు కంటి పరీక్షలను.. హైదరాబాద్ ప్రభుత్వ డెంటల్ కళాశాల సౌజన్యంతో దంత పరీక్షలు నిర్వహించారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టూత్ పేస్ట్‌లు, బ్రష్‌లు అందజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ రొటేరియన్లు లక్ష్మీ విసిరెడ్డి, రమాదేవి, మధుకర్ రంజన్, కాజ్లా రంజన్, ప్రదీప్, కుమార స్వామి దంపతులు పాల్గొన్నారు.

కొరియోగ్రాఫర్‌లో ప్రభుదేవా నాకు స్ఫూర్తి

జానీ మాస్టర్‌ను సత్కరిస్తున్న గణేశ్ మాస్టర్, దైవజ్ఞ శర్మ

ఖైరతాబాద్, ఆగస్టు 24 : కొరియోగ్రాఫర్‌గా రాణించడంలో ప్రముఖ కొరియోగ్రాఫర్ ప్రభుదేవా తన స్ఫూర్తినిచ్చారని జానీ మాస్టర్ అన్నారు. తమిళ చిత్రం తిరుచిత్రాంబలం (తెలుగులో తిరు) చిత్రంలో 'మేఘం కరుగాత' పాటకు ఉత్తమ కొరయోగ్రాఫర్‌గా జాతీయ అవార్డు గెల్చుకున్న జానీ మాస్టర్‌ను సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ యువత సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సత్కరించారు. సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేశ్ మాస్టర్, తెలంగాణ యువత ఇమ్మడి సతీశ్‌తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు.

డెంగీ, మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు

దోమల నివారణకు మందును పిచికారి చేస్తున్న సిబ్బంది

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 24: డెంగీ, మలేరియా నివారణకు చర్యలు తీసుకొని ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేలా చూస్తున్నామని జిల్లా మలేరియా విభాగం అధికారి డాక్టర్ రాకేశ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని శాంతినగర్‌లో శనివారం డెంగీ, మలేరియా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకొని వారికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. అలాగే దోమలు వృద్ధి చెందకుండా సిబ్బందితో మిశ్రమాన్ని పిచికారీ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో ఉన్న నీటి తొట్టెలను, పూల కుండీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో రోగాలు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ చెన్నకేశవ్, నారాయణ, రవి, చంద్రకళ, రవీందర్‌రెడ్డి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

బీసీలకు మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

హిమాయత్‌నగర్,ఆగస్టు24: దేశంలోని బీసీల సంక్షేమం కోసం జాతీయ స్థాయిల్లో ప్రత్యేకంగా బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేక పోతుల నరేందర్‌గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జనాభాలో 56 శాతం గా ఉన్న బీసీలకు బీసీ మంత్రిత్వ శాఖ లేకపోవడం వల్ల విద్యా, ఆర్థిక, రంగాల్లో బీసీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపద సృష్టించే ప్రజలకు దాన్ని అనుభవించే హక్కు మాత్రం దక్కడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు రాజ కీయంగా శాసించే స్థాయికి ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే పేరిట బీసీ సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేసి బీసీ యువతకు రూ.10లక్షల రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి

రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు

శంషాబాద్ రూరల్, ఆగస్టు 24: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని శంషాబాద్‌లోని జీఎంఆర్ చిన్మయ విద్యాలయలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ విద్యాలయ ప్రిన్సిపాల్ సుమతి, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జి ఉమా, టీచర్లు పద్మప్రియ, శిల్పా, గ్రీష్మ, మోనిషా, సంగీత, స్వేతా, నీతుతో పాటు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హైదర్‌గూడలోని పాఠశాలలో..

మైలార్‌దేవ్‌పల్లి: శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్, రాంబాగ్, హైదర్‌గూడ, కాటేదాన్ పాఠశాలల్లో విద్యార్థులు శ్రీ కృష్ణుడు, రాధా, గోపికల వేషాధారణలో ఆకట్టుకున్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 24: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీలో పార్కు అభివృద్ధి పనులను, ప్రహరీ నిర్మాణ పనులను ఆయన జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎక్కడా కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చేస్తున్నామన్నారు. పార్కుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. బుచ్చిరెడ్డి, నర్సింహారెడ్డి, ఎల్.వి .రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ప్రభావతి, భూ పతిరెడ్డి, కృష్ణారెడ్డి, చందునాయక్, పాండురంగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఏఈ నర్సింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భాను, పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న హస్త కళా ప్రదర్శన

హిమాయత్‌నగర్,ఆగస్టు24: వృత్తిదారులను ప్రోత్సహించాలనే సంకల్పంతో కోల్‌కతాలోని శాంతినికేతన్‌కు చెందిన స్వచ్ఛంద బృందం ఆధ్వర్యంలో నారాయణగూడలోని వైఎంసీఏ ఆవరణలో ఏర్పాటు చేసిన స్వయంభర్ నారి అనే వస్త్ర,హస్తకళా ప్రదర్శన అందరిని ఆకట్టుకుంటుంది. నాణ్యమైన వస్త్రాలు, హస్త కళా ఖండాలు ఉత్పత్తి దారుల నుంచి నేరుగా వినియోగదారులకు సరసమైన ధరలకు అందించేందుకే ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. సిల్క్‌కాటన్ చీరలు, వెదురు,అరటి నారతో తయారు చేసిన చీరలు, వస్త్రాలు, జ్యువెల్లరీ,బాటిక్ బెడ్‌షీట్స్ తదితర వస్తువులు అందు బాటులో ఉన్నా యి. ఈ నెల 29 వ తేదీ వరకు జరిగే ఎగ్జిబిషన్‌ను నగర వాసులు సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకుడు సైకత్ తెలిపారు.

సుజాత మహారథికి డాక్టరేట్

ఖైరతాబాద్, ఆగస్టు 24 : నిమ్స్ దవాఖానలో పీహెచ్‌డీ వైవా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రిహాబిలిటేషన్ మెడిసిన్ అంశంలో థీసిస్‌ను సమర్పించిన వైద్యురాలు సుజాత మహారథికి డైరెక్టర్ డాక్టర్ బీరప్ప పీహెచ్‌డీ పట్టా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ మంజు జైన్, డాక్టర్ రాజు అయ్యంగార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

గండిపేటలో వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన మున్సిపల్ అధికారులు

మణికొండ, ఆగస్టు 24 : నిబంధనలను ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా విల్లాల అనుమతులతో వ్యాపార కేంద్రాలను నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను శనివారం మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. గండిపేట గ్రామ ప్రధాన రహదారిలో నిర్మిస్తున్న విల్లాలను ఆనుకుని వ్యాపార కేంద్రాలపై స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇటీవల కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి దృష్టికి మరోసారి స్థానిక ప్రజలు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన కమిషనర్ టౌన్‌ప్లానింగ్ సిబ్బందికి ఆదేశాలను జారీ చేసి వ్యాపార కేంద్రాలను పూర్తిగా నేలమట్టం చేశారు.

బహదూర్‌గూడలో..

శంషాబాద్ రూరల్: ప్రభుత్వ భూములను అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు. శంషాబాద్ మండలంలోని బహదూర్‌గూడ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 62లో 500 ఎకరాలు,28లో 150 ఎకరాలు భూమి పూర్తిగా ప్రభుత్వానికి చెందిన భూమి అందులో కొందరు అక్రమార్కులు నోటరీల ద్వారా కొనుగోలు చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జాలు చేస్తూ నిర్మాణాలు చేపడుతున్నట్లు సమాచారం రావడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన రెవెన్యూ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాలతో శనివారం జేసీబీలతో నిర్మాణాలను కూల్చివేశారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

సిటీబ్యూరో, ఆగస్టు 24 (నమస్తే తెలంగాణ) : ట్రైనీ వైద్యురాలిపై జరిగిన ఘటనను నిరసిస్తూ నిందితులకు శిక్ష విధించాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ మహిళా సబ్ కమిటీ సంతకాల సేకరణ జరిపింది. సెక్రటేరియట్ ఎల్ఐసీ హైదరాబాద్ జోనల్ కార్యాలయంలో మధ్యాహ్న భోజన సమయంలో ఉద్యోగులు, క్లాస్ 1 అధికారులు, నిలోఫర్ పీజీ మెడికల్ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ జాతీయ పూర్వ ఉపాధ్యక్షులు వీవీఆర్ శాస్త్రి, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, మహిళా సబ్ కమిటీ కన్వీనర్ మైథిలి, మద్దిలేటి, సుజాత, ఝాన్సీ, సరస్వతి, రాజేశ్వరి పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public is hereby informed that my clients **1. Mrs. Fowzia Banu, W/o. Mr. Md. Julfikar Azmi 2. Mr. Rahimuddin Amaan S/o. Mr. Md. Julfikar Azmi,** R/o. Flat No. 402, Moiz Residency, P & T Colony, Hyderabad-500091, is intended to purchase the property of Plot No. 75, is part of Sy. Nos. 90/అ, 90/ఆ to 90 -, 90/ఇ, 90/ఈ, 90/ఉ, 90/ఊ, 90/ఋ, 90/ ఌ, 94/అ, 94/ఆ, 94/ఇ, 94/ఈ, 94/ఉ, 94/ఊ, 94/ఋ, 94/ఌ (Sunrise Homes Township), admeasuring 222.22 Sq. Yards or 185.77 Sq. Mts., situated at Upperpally Village, Rajendranagar Mandal & Municipality, Ranga Reddy District from Mr. Sunil Kumar Wadhwani S/o. Mr. G. B. Wadhwani who is owner of the property under Registered Sale Deed doc No. 9023/2003 dated 03.12.2003 (SRO Rajendranagar). In case any person/s are having any right, title, claim, interest or objection may approach the office of the undersigned within 7 days from the date of this notice along with documentary proof. In case no objection/s are received, my